# టన్నెల్ వర్క్స్ లలో నిష్ణాతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం నుండి, శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఎంతటి ఉన్నతస్థాయి పరిజ్ఞానైనా ఉపయోగించి సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావాలన్న రాష్ట్రముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం న్యూఢిల్లీలోని బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్ ,టన్నెల్ వర్క్స్ లో నిష్ణాతులైన వారిని ప్రత్యేకంగా పిలిపించారు. బుధవారంఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జడ్చర్ల శాసన



సభ్యులు అనిరుద్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , టీఎస్ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ, లు సహాయ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా లెఫ్టినెంట్ కల్నల్ హార్పల్, ఎన్డీఆర్ఎఫ్ డి ఐ జి మోహ్సెన్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె ప్రసాద్, రాబిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్ మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్ కురేషి ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలను మంత్రులు సమీక్షించారు. డి బిఎం వరకు చేరే మార్గాలను సహాయక బృందాలు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రులకు అధికారులు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా వున్న బురద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

18వ వసంతంలోకి

గురువారం 27 ఫిబ్రవరి 2025 పేజీలు 8


# ఎస్ఎల్బీసీ సొరంగంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

## - ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్ లో టన్నెల్ లోకి వెళ్లిన మంత్రి జూపల్లి.





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల దోమల పెంట సమీపంలోని ఎస్ ఎల్ బి సి టన్నల్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్ లో టన్నెల్లోకి వెళ్లి సహాయక చర్యలను సమీక్షిస్తున్నారు. ప్రమాద స్థలం దగ్గర నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఎజెన్సీ ప్రతినిధులతో ఇంటర్ కాం ఫోన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సహక చర్యల గురించి తెలుసుకుంటున్నారు. స్వయంగా సహాయక చర్యల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్పంచు కుంటున్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు లోపల జరుగుతున్న సహాయక చర్యల పనుల గురించి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రమాదం జరిగిన తీరును మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇంజనీరింగ్, సహాయక బృందాలకు మంత్రి దిశానిర్దేశం చేస్తున్నారు. బయట నుంచి ప్రమాదస్థలికి సొరంగంలో మధ్య దూరం 13.5 కి.మీ ఉందని సహాయక చర్యలు సాధ్యమైనంతవరకు చేయాలని సూచిస్తున్నారు.

# చెంచుల ఆత్మగౌరవానికి ప్రతీక బౌరాపురం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




**లింగాల, మేజర్ న్యూస్ :** చెంచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన బౌరాపురంను తెలంగాణ ఆదివాస జాతరైన మేడారంలాగా బౌరాపురం భ్రమరాంబ,మల్లికార్జున స్వామి జాతరను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం భౌరాపురం ఆలయం వద్ద జరిగిన చెంచుల సభలో ఆయన మాట్లాడుతూ శ్రీశైలం కంటే 300 ఏళ్ల కిందటి పురాతనమైన బౌరాపురం ఆలయం గతంలో నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. నల్లమల ప్రాంతం పురాతన శివాలయాలకు, ఇతర దేవాలయాలకు, వనమూలికలకు నిలయమని, ప్రకృతి రమణీయతకు పేరుగాంచిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నల్లమల ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇటీవల మంత్రులు, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు నల్లమల అటవీ ప్రాంతాన్ని సందర్శించారని గుర్తు చేశారు. పర్యాటక హబ్బుగా నల్లమల ప్రాంతాన్ని తీర్చిదిద్దడంలో భాగంగా మెరుగైన రవాణా మౌలిక వసతులను కల్పించినట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న పర్యాటకులకు జంగిల్ సఫారీ ద్వారా నల్లమల అడవి ప్రాంతంలోని దర్శన స్థలాలు తిలకించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పర్యాటకులకు ఇక్కడి విశేషాలు తెలియపరచడానికి చెంచులనే గైడ్ లాగా నియమించినట్లు వెల్లడించారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రజా పాలన సాగుతున్నదని పేదరిక నిర్మూలన కోసం ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. చెంచుల సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సీఎం సహాయ సహకారాలతో అభివృద్ధి పరిచి బౌరాపురంను మరో తెలంగాణ శ్రీశైలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, చెంచు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలలో భక్తుల సందడి



**వంగూర్ మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో బుధవారం భక్తులతో సందడి నెలకొంది. మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రత్యేకించి శివాలయాలలో భక్తులు నియమ నిష్ఠలతో ఉపవాసాలను పాటిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పండుగ సందర్భంగా మండల పరిధిలోని వంగూరు గేటు మల్లు అనంత రాములు కాలానికి చెందిన పుల్కరం రాములు పెంటమ్మ దంపతులు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కాశీ నుండి తెచ్చిన గుడి గంటలను రామలింగేశ్వర గర్భగుడి, భ్రమరాంబ గర్భగుడికి సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ కార్మికుల బాధలు వర్ణనాతీతం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఎస్ ఎల్ బి సి టన్నెల్ కార్మికుల బాధలు చెప్పనలవి కాదని టన్నెల్ లో పనిచేస్తున్న కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు 10 గంటల పాటు టన్నెల్ లో పనిచేయించుకుంటూ గొడ్డు చాకిరి చేపించుకుని 600 రూపాయలు కూలి మాత్రమే ఇస్తున్నారంటూ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం ఉందని తెలిసిన మళ్లీ మట్టి తొలగించడానికి రమ్మని పిలుస్తున్నారని తాము లోపలికి వెళ్ళాక మళ్ళీ ట న్నేల్ కూలి ఏదైనా ప్రమాదం సంభవిస్తే మా పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్నారు మూడు నెలలుగా లో పనిచేస్తున్న వారికి నేటికీ కూలీ ఇవ్వలేదని అడిగితే ఇష్టముంటే చేయండి లేకపోతే మానేయండి అంటూ బెదిరిస్తున్నారని ఎస్ఎల్బీసీ టన్నెల్ కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా శివపార్వతుల కల్యాణం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దెల్ బీడ్ గ్రామంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదట స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఓం నమః శివాయ అనే పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ శివస్వాములు నేడు ప్రత్యేక పూజలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు,శివస్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**- శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు**



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీ ఉమామహేశ్వర ఆలయం, శ్రీ కుంభమేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరాలయం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు శివాలయాలలో అభిషేకాలు చేయించారు. భక్తులు పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, ఉమామహేశ్వర ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండి మధ్యాహ్నం వరకు స్వామివారికి ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి, సిద్ధరామయ్య స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు చేయించారు. అభిషేకాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు. దర్శనం కోసం గంట నుండి రెండు గంటల వరకు భక్తులు క్యూలైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలువురు భక్తులు మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాస దీక్షతో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. రోజంతా శివాలయం వద్ద భక్తుల ఓంకార నాదం శివనామస్మలతో శివాలయాలు గ్రామాలు మారుమోగాయి. ఎక్కడ చూసినా భక్తి భావం ఉట్టిపడింది. పెద్దలు మహిళలు వృద్ధులు కాకుండా చిన్నారులు సైతం ఆలయాలకు తరలివచ్చి పరమశివుడిని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల వద్ద స్వామివారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ వేడుకల్లో శ్రీ ఉమామహేశ్వర ఆలయం ఆలయ కమిటీ సభ్యులు వి ఆంజనేయులు, సివి ఆంజనేయులు, పోలేపల్లి అనంత కుమార్, చిన్ని కృష్ణయ్య, శ్రీనివాసులు, మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు మిఠాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివ మార్కండేయ దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్థానిక అయ్యప్ప కొండపై వెలసిన శివ మార్కండేయ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం గణపతి పూజ, అర్చన, పంచామృత అభిషేకము, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, భజన రాత్రి లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం శివ పార్వతుల కళ్యాణము నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి.స్వామివారి కి మంగళ నీరాజనములు భక్తితో సమర్పించిరి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. తీర్థప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజ్జ శంకర్, వెంకటేష్, పానుగంటి బాలరాజు, మేకల శ్రీనివాసులు, పల్నాటి బాలరాజు, దాసు వెంకటేశు, బిజ్జ శంకరు, అప్పం అనంతరాములు, కడుదాసు సత్యనారాయణ,కోడి సుకుమార్, వెంకటేశు, సూర్య ప్రతాప్, పల్లాటి నాగ స్వామి, కోడి రాజశేఖర్, కొంగరి సత్యనారాయణ, పల్నాటి బుచ్చన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో శివకుమార్ రెడ్డికి అవకాశం కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్**



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్యాబలం మేరకు కాంగ్రెస్ నాలుగు శాసనసభ ఎమ్మెల్సీ స్థానాల్లో గెలిచే అవకాశం ఉంది అందులో కుంభం శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ కోటలో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ప్రజల మధ్యలోనే ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే నెరవేర్చిన కుంభం శివకుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం కట్టుబడి ఉండి అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ పార్టీని విజయం సాధించే దిశగా నిరంతరం కార్యకర్తలు కలిసి పని చేసినందుకు అధిష్టానం ఆయన సేవలు గుర్తించి ఆకాశం కల్పించాలని ఆయన తెలియజేశారు.

# మారు మ్రోగిన శివనామ స్మరణ

**- ఘనంగా మహాశివరాత్రి వేడుకలు**

**- శైవాలయాలలో భక్తుల సందడి**



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని స్థానిక శివాలయాలలో భక్తుల శివనామ స్మరణతో మారు మ్రోగాయి.చిన్న వడ్డేమాన్ సమీపంలోని స్వయంభుహ వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఉదయం నుంచి వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.పరమశివుడు అభిషేక ప్రియుడు అందుకే భక్తులు శివలింగానికి అభిషేకం నిర్వహిస్తే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహా రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు శ్రీ రామలింగేశ్వర ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.ఆయా గ్రామాల్లోని స్థానిక శివాలయాలలో రుద్రాభిషేకం పూజలు నిర్వహించారు.రాత్రికి మహాశివుడు లింగోద్వకాలంలో శివలింగానికి అభిషేకం పూజలు నిర్వహించేందుకు భక్తులు పోటెత్తారు.మహాశివరాత్రి పర్వదినాన ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రాత్రికి జాగరణ చేపట్టి గురువారం తీపి వంటలతో ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి ఉపవాస దీక్షలను విరమిస్తారు.స్థానిక శివాలయాలలో శివ భక్తి కీర్తనలతో గ్రామాలు భక్తి భావంతో నిండిపోయాయి.

## భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి..






**కోస్గి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేపట్టారు. బుధవారం మండల పరిధిలోని గ్రామాలలో మహిళలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రలు భక్తులతో కిటకిటలాడాయి.పట్టణంలోని నీలకంటేశ్వర స్వామి దేవలయం,ఇంద్రనీలేశ్వర దేవాలయం,తిమన్న బావి శివంజనేయ దేవాలయాలలో భక్తులు పార్వతి పరమేశ్వరులను దర్శినుకుని, ఉపవాస దీక్షలు విరమించారు.అనంతరం భక్తులు జాగరణ చేసి భక్తితో దేవదేవుని స్మరించు కున్నారు.పట్టణంలోని తిమన్న బావి శివంజనేయ దేవాలయంలో భక్తులకు శివస్వాములు పండ్లు అందించారు.

## వైభవంగా అంతర్ గంగ లింగేశ్వర స్వామి కళ్యాణం



**గండీడ్ మేజర్ న్యూస్:** అంతర్ గంగ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.బుధవారం ధ్వజరోహణము, రుద్రాభిషేకం,బిల్వర్చన శకటోత్సవం సాయంత్రం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు. భక్తులు శివ నామస్మరణంతో స్వామివారి కళ్యాణం లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే పండ్ల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలు మండల పరిధిలోని పోమాల గ్రామంలో నెలకొన్న శివాలయం దగ్గర భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తంచేస్తూ,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డిలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, కుమార్, రామకృష్ణ, నర్సింలు, నరేష్, యాదయ్య, నరసింహులు, గణేష్, శ్రీకాంత్, విక్రమ్, వెంకటేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన శివనామ స్మరణ ఘనంగా పల్లకి సేవ ఊరేగింపు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామర్ గిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల పల్లకి గ్రామ పుర వీధుల గుండా శివ నామ స్మరణ తో ఊరేగింపు జరిగింది.గ్రామం లోని ప్రజలు ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నారాయణ స్వామి, రవీందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, శివ స్వాములు, మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు.

## శివోహం శివోహం అంతా శివమయం మార్మోగిన శివనామ స్మరణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రైట్డి పల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఉపవాసం ఉండి సాయంత్రం స్వామి పండ్లు,ఫలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా రాత్రికి బజానది కార్యక్రమాలు కొనసాగుతాయి అని గ్రామ పెద్దలు యువకులు పేర్కొన్నారు.

# మహా వీరుడు విర సావర్కర్ అయన సేవలు చిరస్మరణీయం

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.సత్యయాదవ్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహావీరుడు స్వాతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం నారాయణపేటలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం విరసావర్కర్ సేవలను ఉద్దేశించి ఈ సందర్భంగా బిజెపిజిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడుదస్ అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు కాకర్ల భీమయ్య బజరంగ్దళ్ నగర ప్రముఖ నిరటి వెంకటేష్ బిజెపి కృష్ణ చిన్నారఘు వీరేష్ రవి ఏబీవీపీ నరేష్ భరత్ తదితరులుపాల్గొన్నారు.

# ఆలయాలలో మార్మోగిన శివనామస్కరణ



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలకు భక్తులు పొట్టెత్తారు. ఎన్టీఆర్ కాలనీలో సాంబట్ల తోటలో గల వృద్ధ మల్లికార్జున దేవాలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేకంగా శివాలయానికి తొలి పూజ అభిషేకంతో పూజలు నిర్వహించిన గువ్వలపల్లి కుటుంబ సభ్యులు ఆలయ అర్చకులతో మహా బోలా శంకరుని వారిని చిత్రపటం పల్లకి సేవతో గ్రామం గ్రామ గుండాలు తిరుగుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉదయం నుంచి రాత్రి వరకు అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించు ఆలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పటేల్ నరసింహులు.గువ్వల పల్లి కొండన్న. ఉమాదేవి. రాఘవేందర్. అఖిల. కీర్తన. వినయ్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# టీపోపా క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ గౌడ్ టీపోపా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం అయ్యప్పగుట్టపై గల శ్రీ శివమార్కండేయ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. తెలంగాణ పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీపోపా) రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు తిరుమల వెంకటేష్, బిజ్జ శంకర్, దాసు వెంకటేష్, జన్ను వెంకటేష్, పల్లాటి బాలరాజు, పల్లాటి బుచ్చన్న, పల్లాటి తారకం, కోడి రాజశేఖర్, టీపోపా జిల్లా అధ్యక్షులు భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు, దాసు పద్మనాభుడు, బిజ్జ విశ్వనాథం, కోడి సుకుమార్, కొంగరి సత్యనారాయణ, కొంగరి నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**గండీడ్ మేజర్ న్యూస్:** ఉమ్మడి గండీడ్ మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెకెఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన మంచి ప్రతిభ కనబరిచిన 11 మంది నిరుపేద విద్యార్థులకు ఒక్కరికి 2500 రూపాయల చెక్కులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,మహమ్మదాబాద్ బిజెపి అధ్యక్షులు మూస నరసింహ,జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ,ప్రధాన కార్యదర్శులు కాశీనాథ్, నరహరి రెడ్డి,రాజు, ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్,కిసాన్ మోర్చా అధ్యక్షులు సటెం వెంకటయ్య, బీజేవైఎం అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కు భూమి పూజ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ ఐదవ వార్డ్ బీసీ కాలనీలో సబ్ స్టేషన్ వెనుక శ్రీ ఆంజనేయ స్వామి. దేవాలయం నిర్మాణానికి అఖిలపక్షం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజుల ఆశిరెడ్డి , బిజెపి కొండయ్య, నరసింహ గౌడ్,చిన్న హనుమంతు, మాజీ ఎంపిటిసి బలరాంరెడ్డి, మల్లికార్జున్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ని స్వామి,మల్లేష్,కల్లూరి నాగప్ప, డాక్టర్ శ్రీరామ్ ,మొగులప్ప,జగ్గాలి రాములు,సాగర్, నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా నారాయణపేటలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా శివాలయాలలో భక్తులు శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శివాలయాలలో భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శివలింగానికి మంచినీరు చెరుకు రసం వివిధ రకాల పూలతో అభిషేకాలు నిర్వహించారు. కాగా 18వ మఠం లో ఉన్న శివలింగానికి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య, లిక్కి రఘు అరకంచి రవి లతోపాటు శివలింగానికి అభిషేకం చేయించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉపవాస దీక్ష విశిష్టత గురించి ఆలయ పూజారి వారికి వివరించారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీరసావర్కర్ వర్ధంతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మహావీరుడు స్వాతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం రోజు నారాయణపేటలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ఆయన చూపిన మార్గంలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు గారు జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్ గారు నగర కార్యదర్శి ప్రవీణ్ కడుదస్ అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు కాకర్ల భీమయ్య గారు బజరంగ్దళ్ నగర ప్రముఖ నిరటి వెంకటేష్ బిజెపి కృష్ణ గారు చిన్నారఘు వీరేష్ రవి ఏబీవీపీ నరేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

### మహా కుంభమేళాలో అన్నదానం..
### చింతా శ్రీపతి స్వామి ఆధ్వర్యంలో వితరణ..



మక్తల్ మేజర్ న్యూస్ : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతున్న కుంభమేళాలో మండల పరిధిలోని పంచదేవ్ పాడ్ గ్రామంలోని శ్రీపాదచాయ ఆశ్రమ మఠాధిపతి చింతా శ్రీపతి స్వామి ఆధ్వర్యంలో దాదాపు 45 రోజుల పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కుంభమేళాకు దేశవ్యాప్తంగా దాదాపు 60 కోట్ల వరకు భక్తులు తరలి రావడంతో పలు చోట్ల ఉచితంగా అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారని, అందులో భాగంగా తన శక్తి మేరకు 45 రోజుల పాటు అన్న ప్రసాద వితరణ నిర్వహించామని శ్రీపతి స్వామి తెలిపారు. యూపీ ప్రభుత్వం భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చక్కగా చేసిందని, శివరాత్రితో కుంభమేళా ముగిసిందని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీపతి స్వామి ధన్యవాదాలు చెప్పారు.

## స్మశానంలో శివుడికి ప్రత్యేక అభిషేకం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ స్మశాన వాటికలో మంగళవారం అర్ధరాత్రి ఎస్ ఎస్ కే సమాజ్ యువజన సంఘం సభ్యులు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పరమ శివునికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు.మహా శివుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమంలో సభ్యులు విట్టల్ గట్టు సందీప్ కళ్యాణి ప్రకాష్ బస్సు దే అర్జున్ బసుదే తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ అధికారి బిరం సుబ్బారెడ్డి అవినీతి అక్రమాల పై అధికారులు స్పందించర..?

- రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ కి ఫిర్యాదు..
- బీసీ సంక్షేమ శాఖ అధికారి అవినీతిలో రాష్ట్రస్థాయి అధికారులకు వాటా.....!
- బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం....
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్....




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి వైద్య కళాశాల హాస్టల్ అద్దె నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆధారాలతో వనపర్తి బీసీ వెల్ఫేర్ కమీషర్ పై ప్రభుత్వ కార్యదర్శి కీ ఫిర్యాదు చేయనున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి అవినీతి అక్రమలపై రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం శూన్యమని ఆయన అన్నారు. విచారణ వచ్చినా రాష్ట్ర అధికారి జిల్లా అవినీతి అధికారితో ములకత్ అయినట్లు ఆయన ఆరోపించారు. విచారణ రిపోర్టు పెట్టకుండా ఆయనపై చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన అన్నారు.వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినుల వసతి కోసం కేటాయించిన అద్దె నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆరోపించారు. 13 లక్షల 780 రూపాయలు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా, ఈ నిధులను చట్టవిరుద్ధంగా వేరే ప్రయోజనాలకు మళ్లించారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, నిధుల దుర్వినియోగంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .2016లో జారీ చేసిన ఆర్ సి నెంబర్ బిసి1/1134/92, 27-09-2016 ఉత్తర్వులను సైతం అధికారులు తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు.



**రాష్ట్ర ఖజానా లేక ప్రభుత్వం విలవిల... జిల్లా బీసీ అధికారి అక్రమాల అవినీతి తో కళకళ...**

ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేక విలవిలలాడుతుంటే జిల్లాలో ఉండే జిల్లా బీసీ సంక్షేమ అధికారుల లాంటి అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళు కళకళలాడుతున్నారని ప్రజాస్వామ్య ప్రగతిశీల పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొండనాగుల్లో జరిగిన అక్రమాలపై ఏసీబీ కేసు నమోదు చేశారు కానీ కొంతమంది అవినీతి రాష్ట్రస్థాయి అధికారుల వల్ల బీసీ సంక్షేమ అధికారిగా బీరం సుబ్బారెడ్డి అక్రమంగా జిల్లా పదవి పొందాలని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి దగ్గర 50వేల రూపాయలు లంచం తీసుకొని నియమించినట్టు ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు సేవలు అందించే ఉద్యోగులను తన సొంత ఇంట్లో పని మనిషిగా కార్ డ్రైవర్ గా మరొకరిని నియమించుకొని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టాడని ఆయన ఆరోపించారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ నిధులు వడ్డీ డబ్బులు 25 లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆయన తెలిపారు. వసతి గృహ భవనాన్ని మెడికల్ కాలేజ్ హాస్టల్ కు ఇవ్వడం జరిగిందని ఆ యొక్క కిరాయి డబ్బులు లక్షల రూపాయలు సొంత ఇంటి వ్యవహారంలో వ్యవహరించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఆధారాలతో సహా రాష్ట్ర కమిషనర్ ఫిర్యాదు చేస్తే కమిషనర్ గాని జిల్లాలో కలెక్టర్ గాని సస్పెండ్ చేయకుండా ఆయనను కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ కార్యదర్శి కీ ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్యు కార్యదర్శి సాయికృష, రాకేష్, ప్రవీణ్, బీచుపల్లి, రవీందర్, వేణుగోపాల్, రాజారెడ్డి, చరణ్ తేజ, గణేష్, శ్రీనివాస్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండలంలోని శివాలయాల్లో భక్తుల రద్దీ ...





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్ర పరిధి లో ఉన్న గ్రామాల్లో బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివుడిని పూజించడానికి మరియు శివరాత్రిని జరుపుకోవడానికి ఆలయాలకు తరలివెళ్ళారు. తెల్లవారుజాము నుంచే, కుటుంబాలు తమ సాంప్రదాయ దుస్తులను ధరించి, ఈ సందర్భంగా అలంకరించబడిన తమ సమీప దేవాలయాలను సందర్శించడానికి సన్నాహాలు ప్రారంభించారు.మిడ్జిల్ మరియు వేముల ,బోయినపల్లి ,వెలుగొమ్ముల వివిధ గ్రామాల్లోని ప్రధాన దేవాలయాలు పెద్ద సంఖ్యలో భక్తులను స్వీకరించడం ప్రారంభించాయి. సాయంత్రం శివాలయంలో రుద్రాభిషేకం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించారు .ఆలయాలలో మంచి నీటి వసతిని కల్పించారు. కోనేరు చుట్టూ వెలసిన కల్పవృక్షాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . పండ్లు, బేల్ ఆకులు, పువ్వులు మొదలైన వాటితో విక్రేతలు జోరుగా వ్యాపారలు ఉత్సాహంగా నడిచాయి. జాగరణ సందర్భంగా వివిధ నివాస సంక్షేమ సంఘాలు, కాలనీ సంక్షేమ సంస్థలు మరియు యువజన సంఘాలు రాత్రిపూట మతపరమైన ప్రసంగాలు మరియు సాంస్కృతిక, భజన కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు. శివనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి.స్వామివారి కి మంగళ నీరాజనములు భక్తితో సమర్పించిరి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

## ఎస్ఎల్బీసీ ఘటనకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే :

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్ ఎల్బీ సి ఘటనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ అన్నారు. బుధవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా టన్నెల్ తవ్వడం, నిపుణుల సూచనలు, సలహాలు ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. 8 మంది కార్మికులు సజీవంగా బయట కు తీసుకు వచ్చేందుకు వేగవంతం గా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అనేక సమస్యలు పేరుకపోయాయని, ప్రధానంగా ఉదండాపూర్ నిర్వాసితుల పరిహారం సమస్య,రైతుల రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ వంటి సమస్యలు పరిష్కారం చేయలేదని,కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రజానీకాన్ని మభ్యపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ రాములు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,వి పద్మ నాయకులు కె మోహన్, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, జగన్, దిప్లా నాయక్ ,నర్సింలు పాల్గొన్నారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగ పుట్టాస్కరించుకొని బుధవారం మండల పరిధిలోని శివాలయాలు అన్ని భక్తులతో కిటకిట లాడాయి. ఆయా గ్రామాలలో భక్తులు మహాశివరాత్రి పండుగ కు ఆదిశంఖరుని కరుణ కోసం భక్తితో దేవాలయాలలొ పూజలు నిర్వహించడం జరిగింది. ఎటు చుసిన హర నామ స్మరణ కనిపించింది. శానాయి పల్లి గ్రామ పరిధిలో ఉన్న గుడిపల్లి గట్టుపై ఉన్న గట్టుమల్లయ్య స్వామి దర్శించుకొనుటకు ఉమ్మడి జిల్లా నుండి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఇక్కడే శివరాత్రి సందర్బంగా శివ పార్వతి దేవిలా కళ్యాణం మహోత్సవం జరిపించడం జరిగింది. నాగపూర్ గ్రామంలో ఉన్న శివాలయం వద్ద గ్రామ ప్రజలు భారీగా ఉదయం నుండే స్వామి భక్తితో పూజలు చేయడం జరిగింది.

## ఘనంగా శివరాత్రి పండుగ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మహా శివరాత్రి పండుగను ఘనంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో ఉదయం నుంచి భక్తులు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర శివాలయంలో పెద్ద మొత్తంలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకలతోపాటు పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించనునట్లు కార్యనిర్వహణ తెలిపారు పూజారులు గంటా మఠం గిరిజాశంకర్ గంటా మఠం సాయి చరణ్ పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా పర్ధిపురంలో క్రికెట్ టోర్నమెంట్



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మునిసిపాలిటి లోని పర్ధిపురం 05 వ వార్డ్ లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్ధిపురం ప్రీమియం లీగ్ (పిపిఎల్) క్రికెట్ పోటీలను టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికంగా, శారీరకంగా ధ్రుడత్వాన్ని ఇస్తాయని, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదిగి ఊరికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బడేసాబ్, ఫిరోజ్, రఘు గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డికె. స్నిగ్ధా రెడ్డి జన్మదిన వేడుకలు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణం కేంద్రంలోని డికె. స్నిగ్ధా రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అంధుల పాఠశాల లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డికె.స్నిగ్ధా రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్టింగ్ చేయించి అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు క్రిష్ణ వేణి ,బండల పద్మావతీ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు,మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,దేవా దాస్, బిజెవైఎం జిల్లా నాయకులు తరుణ్ ,లడ్డు రాజు డబ్బిలేటి నరసింహ,మోహన్ రెడ్డి ,తిమ్మన్నా, రాజేందర్ శంకర్, ప్రదీప్,అసిఫ్ తదితరులు ఉన్నారు.

## కురుమూర్తి రాయ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం అహర్నిశలు కష్టపడుతున్న అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి





**మదనపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం లోని దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి,కొన్నూర్,నర్సింగాపూర్, ఆరు గ్రామాల రైతులందరికీ శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి రాయ లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన ప్రస్తుతం నాలుగు మోటర్లు ఉండగా ఫస్ట్ పేజీలో ఉన్న రెండు మోటార్ల అనూహ్యంగా రిపేర్ కావడంతో వాటిపై వెంటనే స్పందించి మోటార్లలోని పంపుల పుల్లలు పోవడంతో మోటార్ మెకానిక్ రిపేర్ల బృందాన్ని పిలిచి వాటిని వెంటనే బాగు చేయించి రైతులకు నీళ్లు అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదు అని వాటిని తక్షణమే రిపేరు చేయించారు. దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో శ్రీ కురుమూర్తి రాయిని లిఫ్ట్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నుండి ఇప్పటివరకు లిఫ్ట్ కి సంబంధించిన అన్ని రిపేర్లు కానీ ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే వాటిని రిపేర్ చేయించి నిత్యం లిఫ్టు పర్యవేక్షణలోనే ఉండి రైతులకు పంటలకు సంబంధించి నీళ్లు అందియ్యాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నారు.

## నకిలీ సర్టిఫికెట్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### - నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్న గద్వాల్ పోలీసులు



**గద్వాల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో నఖిలీ సర్టిఫికెట్ సరఫరా చేసిన మిర్యాలగూడకు చెందిన బాలకృష్ణ అనే వ్యక్తిని గద్వాల జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. గత మూడు రోజుల క్రితం అరెస్టు చేసిన నరేష్ మరియు నాగరాజు అనే వ్యక్తులకు మరియు ఇతర వ్యక్తులకు వ్యవసాయ శాఖలో నకిలీ సర్టిఫికెట్స్ సరఫరా చేయగా మరియు ఇతని క్రింద ఏజెంట్ల ద్వారా ఇప్పటివరకు 12 నకిలీ సర్టిఫికెట్స్ సరఫరా చేసినట్లు గుర్తించడం జరిగింది. మొత్తం 12 నకిలీ సర్టిఫికెట్లలో 6 గతంలోనే స్వాధీనం చేసుకోగా ఫిబ్రవరి 25 నాడు సాయంత్రం మిర్యాలగూడ నందు బాలకృష్ణ నకిలీ సర్టిఫికెట్స్ వేరే వాళ్లకు సరఫరా చేయబోతుండగా గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ వారు అతనిని మిర్యాలగూడలో అదుపులోకి తీసుకొని అతని నుండి మూడు నకిలీ సర్టిఫికెట్స్ మరియు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది. ఈ నకిలీ సర్టిఫికెట్లు వ్యవహారంలో బాలకృష్ణ పాటు మరొక వ్యక్తి కూడా ఉన్నట్లు విచారణలో తెలిసింది. త్వరలోనే వీరికి సహకరించిన మరియు అతని ద్వారా సరఫరా చేసి నఖిలీ సర్టిఫికెట్స్ రికవరీ చేసి వాళ్లను కూడా అరెస్టు చేయడం జరుగుతుందని ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 నకిలీ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకోగా ఒక్కొక్క నఖిలీ సర్టిఫికెట్ కు రూ. 70000 వసూలు చేసేవారని గద్వాల్ డిఎస్పీ వై.మోగిలయ్య మీడియా సమావేశం లో తెలియజేశారు.

## జిల్లా లో డిపోఓను వెంటనే నియమించాలి :

### - బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో బిజెపి కార్యాలయం నందు బుధవారం రోజు జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం డీపీఓ సస్పెన్షన్ గురి కావడం తో జిల్లా వ్యాప్తంగా వున్న240గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని గ్రామపంచాయతీ పాలక వర్గం పదవి కాలం పూర్తిఐ 14 నెలలు నుండి సెక్రటరీలకు బాధ్యతలను అప్పజెప్పడం తో పంచాయతీల అభివృద్ధి మొత్తం అధికారులపై ఉండడం ఇదే సమయం లో జోగులాంబ గద్వాల జిల్లా డిపిఓ అవినీతి బయట పడి ఎసిబి అధికారులు సస్పెండ్ చేయడం తో జిల్లా లో డిపిఓ లేకపోవడం తో లిగత 15 రోజులు గడచినా సంబంధిత అధికారి లేకపోవడం తో జిల్లాలో వున్న గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కుంటు పడిందని గ్రామాల్లో పారిశుధ్యం పనులు, త్రాగు నీటి సమస్య, పెరిగిందని అసలే ఎండాకాలం రావడం తో త్రాగునీటి సమస్య వున్న గ్రామాలు జిల్లాలో ఎక్కవగా ఉన్నాయని జిల్లా అధికారి లేకపోవడం తో మండల అధికారులు పంచాయతి కార్యదర్శులు బిల్లులు రాకపోవడం తో సమస్యల పరిష్కారంలో చేతులెత్తేశారని అన్నారు. గ్రామ పంచాయతీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకుని సంబంధిత డీపీఓ అధికారిని వెంటనే నియమించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, పట్టణం అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, నాయకులు కె ఆర్ అశోక్, లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణా ఆచారి, రఘు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి మహెూత్సవమును పురస్కరించుకొని బుధవారం అమరచింత మండలంలో భక్తులు శివాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమరచింత మునిసిపాలిటీలోని శ్రీకృష్ణ నగరంలో వెలసిన శివాలయంలో, ప్రహ్లాద్ నగర్ లో వెలసిన శివాలయంలో, మహంకాళి వీధి లో ఉన్న శ్రీ శివ చౌడేశ్వరి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆరోజు భక్తులు ఉపవాసాలతో ఉండి శివాలయంలో శివునికి అభిషేకం, పుష్పాభిషేకం, మహా హారతి ల పూజలను నిర్వహించారు. శ్రీ శివ చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త, ఆలయ నిర్మాణ దాత అయిన చేనేత పరిశ్రమకవేత్త మహంకాల శ్రీనివాసులు, మహంకాల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో మహంకాల గంగాధర్ దంపతులు శివపార్వతులకు అభిషేకం, పుష్పాభిషేకం, మహా హారతి పూజలలో పాల్గొని పూజలను నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని చంద్రఘడ్ లోని శివాలయంలో, నందిమల్ల సమీపంలో ఉన్న శివాలయంలో, నాగల్ కడుమూర్, పామీ రెడ్డి పల్లె, పలు గ్రామాలలో మహాశివరాత్రి పూజలను నిర్వహించారు.

## శివపర్వతుల కల్యాణ మహెూత్సవం లో పాల్గొన్న సరితమ్మ





**ధరూర్ మేజర్ న్యూస్:** ధరూర్ మండల పరిధిలోని పార్చర్ల గ్రామం లో మహాశివరాత్రి ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణమహెూత్సవం కి హాజరైన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జి సరితతిరుపతయ్య, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు మధుసూదన్ బాబు, పటేల్ శ్రీనివాసులు, , చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, సీసాల వెంకట్రాంరెడ్డి, లత్తిపురం వెంకట్రాంరెడ్డి,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అంజి , సురేష్ జమ్మిచెడు, జమ్మిచెడు ఆనంద్, కొండపల్లి ఈశ్వర్, తిమ్మప్ప, ఆంజనేయులు, బాడేన్న, ఎద్దుల ఆంజనేయులు, లద్దల సౌరన్న, నాయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అభినందనీయం

▶▶ కొత్తూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ సహకారంతో 4 సిసి కెమెరాల ఏర్పాటు

▶▶ సిసి కెమెరాలను ప్రారంభించి గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించిన కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): శాంతిభ్రదల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖకు ప్రజలందరి సహకారం అభినంధణీయమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. దొంగతనాల నివారణ, ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు అహర్నిషలు చేస్తున్న కృషి చేస్తూ ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, షాపులు, వర్తక, వాణిజ్యకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్న పోలీసుశాఖ పిలుపుకు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు సహకారం అందించడం ప్రశంసణీయమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాండగూడెం గోవర్ధన్‌గౌడ్ ఆర్థిక సహకారంతో స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన 4 సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ ఎస్.ఐ, పోలీసులతో కలిసి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

★ జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన...అందెల

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాదర్గుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ హాజరై, బిజెపి శ్రేణులు అందరికీ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందెల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ శిశుమందిర్లలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్ ల చెక్కులను అందించారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజులలో ఏదో ఒకరకంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి ,రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ ,నంద ,ఆడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

▶▶ కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు

▶▶ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్

▶▶ రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాచకొండలోని హజ్రత్ గాలిఫ్ దర్గాలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అద్యక్షుడు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం మల్‌రెడ్డికి ఉందన్నారు. కావునా ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల బాషా, ఎండీ రహీం షరీఫ్, బైకని నరేందర్ యాదవ్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

★ మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ శివాలయంలో బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన కాశిబుగ్గ శివాలయంలోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు. హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి, రాత్రి 8 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి పూజలు

★ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి గర్భగుడిలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయకమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన బాలాపూర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట వెంక టాపురం గ్రామ సరి హద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి కి బుధవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ జానీ భాష, ఆలయ కమిటీ అధ్యక్షులు సిలివేరి సాంబశివ, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# సర్ సివి రామన్ ఎక్సెలెన్స్ అవార్డుకు ఎంపికైన ఉస్మానియా వీసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం ఈ ఏడాది సర్ సివి రామన్ ఎక్సెలెన్సీ అవార్డు - 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధాలు పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈనెల 28, శుక్రవారం ఈ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ప్రొ. కుమార్ మొలుగూరమ్, వైస్-ఛాన్సలర్, సివిల్ ఇంజనీరింగ్‌లో అత్యంత గౌరవనీయమైన విద్యావేత్త మరియు పరిశోధకుడు, అతని వృత్తి జీవితం 29 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి. విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నుండి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడని చెప్పారు. అంతర్జాతీయ మరియు జాతీయ జర్నల్‌లు మరియు కాన్ఫరెన్స్‌లలో ప్రచురించబడిన 100 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలను సైతం రచించారనీ అన్నారు. 90 కంటే ఎక్కువ ఎం ఇ డిజర్టేషన్‌లు మరియు అనేక పీహెచ్డీ థీసిస్‌లకు పర్యవేక్షణ వహించినట్లు తెలిపారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి "ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు", ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి "ఇయర్ ఆఫ్ 2018 ఇంజనీర్" అవార్డు మరియు 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నట్లు గుర్తు చేశారు. 2019 మరియు 2020 సంవత్సరాలకు టి ఎస్ - పి జి సెట్ కన్వీనర్, ఓయూ లో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, సివిల్ ఇంజనీరింగ్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ మరియు ఓయూ సి ఇ లో మూల్యాంకనం మరియు మౌలిక సదుపాయాల డైరెక్టర్, ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి, వైస్-ప్రిన్సిపాల్, యు సి ఇ , ఓ యు మరియు అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పరిపాలనా పాత్రలను నిర్వహించారు. విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలతో పాటు ప్రక్రియలను ఆధునీకరించడానికి పరీక్షల విభాగంలో అనేక డిజిటల్ సంస్కరణలను ప్రారంభించాడు. 2018 నుండి 2021 వరకు ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్‌గా పని చేసినట్లు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం శతాబ్ది వారసత్వానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా తెలంగాణ ప్రభుత్వం అతన్ని నియమించింది.

అతను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రవాణా ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు.ప్రొ. కుమార్ యొక్క అంతర్జాతీయ అనుభవంలో వివిధ ప్రపంచ నగరాల్లో (20 నగరాలు మరియు 15 దేశాలు) పరిశోధనను సమర్పించడం మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ముఖ్యోపన్యాసాలు మరియు సెషన్ చైర్‌లను అందించడం జరిగాయన్నారు . అతను 2022 నుండి 2024 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్‌గా అత్యున్నత విద్యా స్థానాన్ని కూడా కలిగి ఉన్నాడన్నారు. 2024 అక్టోబర్ 19న ఉస్మానియా విశ్వవిద్యాలయం 26వ వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సంవత్సరాల్లో తన మాతృసంస్థను కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనకు లోతైన నిబద్ధత ఉన్న వ్యక్తిగా ఆయనను కొనియాడారు.

# రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్‌గా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ - కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు - మహిళా వ్యాపారవేత్తలకు వినూత్న వేదిక




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (WISE) 2025 ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు.ఈవెంట్‌లో బీ2బీ ఎక్స్‌పో, ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు ఉంటాయి. %మీావీజు% మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గ్లోబల్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. నౌకాదళం, రైల్వేలు, అపోలో హాస్పిటల్స్, ఎన్ఎండీసీ వంటి 40కి పైగా కార్పొరేట్ కంపెనీల ప్రొక్యూర్మెంట్ టీమ్స్ ఇందులో పాల్గొననున్నాయి.ఈ సదస్సులో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్-బోర్డర్ కోలాబరేషన్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 108 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు 'శక్తి' అవార్డులు అందజేయనున్నారు. సంస్థాపక డైరెక్టర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఇది మహిళా వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్, వ్యాపార విస్తరణ కోసం ఒక గొప్ప వేదిక అవుతుందన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు 10కోట్ల విరాళాం






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్స్టిట్యూట్ క్యాన్సర్ పై పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ పరిశోధన విభాగమైన ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్‌ను భారీ ఎత్తున విస్తరిస్తూ అత్యాధునిక పరిశోధనా పరికరాలను సమకూర్చుకోవాలని నిర్ణయించింది. ఇలా పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించిన సంస్థ నిర్ణయానికి ఊతమిస్తూ డా. రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణి ప్రసాద్ దంపతులు 10 కోట్ల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ నిధులతో హాస్పిటల్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశోధనా విభాగాన్ని అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరములు కొనుగోలు, పరిశోధనల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, పరిశోధనలను చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సరికొత్త పరిశోధనాశాలను కళ్యాణి ప్రసాద్ పరిశోధనాలయంగా పేరు పెట్టనున్నారు. దాతలకు స్వాగతం పలుకుతూ డా. కె కృష్ణయ్య, సీఈఓ , మాట్లాడుతూ హాస్పిటల్ చేస్తున్న సేవలను, 25 సంవత్సరములుగా సాగుతున్న సంస్థ ప్రయాణాన్ని వివరించారు. అలానే చికిత్స తో పాటూ పరిశోధనలకు మొదటి నుండి హాస్పిటల్ పెద్ద పీట వేస్తోందని అయితే నిధుల కొరత కారణంగా కొంత ఆలస్యమైనా ప్రస్థుతం దాతల ద్వారా అందిన సహాయంతో దీనిని వేగవంతం చేస్తామని అన్నారు. అనంతరం నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, మాట్లాడుతూ ముందుగా సభికులకు, రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థను స్థాపించే సమయంలో పేదలకు అందుబాటైన ధరలలో ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందించాలనేది మొదటి లక్ష్యమైతే క్యాన్సర్ పై పరిశోధనలు చేయడం ద్వారా వ్యాధిని నిరోధించడంతో పాటూ భారత దేశ అవసరాలకు అనుగుణంగా వ్యాధి కారకాలపై పరిశోధనలు చేయాలనేది మరో లక్ష్యంగా చేర్చడం జరిగిందని చెప్పారు. సాధారణంగా రోగులు లేదా చిన్న పిల్లల చికిత్స కోసం విరాళాలు అందిస్తుంటారని అయితే డా. ప్రసాద్ గారు సైన్స్ పరిశోధనలకు విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. శివరాత్రి పర్వదినాన ఇంతటి మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టడం శుబదాయకమన్నరు. కళ్యాణి ప్రసాద్ క్యాన్సర్ పై పోరాడి విజయాన్ని సాధించిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించారు. ఇలా అందించిన విరాళంలో ప్రతి పైసాను సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర ప్రసాద్ ను ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్ లో బోర్డు మెంబర్ గా చేరాలని అహ్వానించారు. డా. ప్రసాద్ దంపతులు అందించిన విరాళం భవిష్యత్తులో సైన్సు పరిశోధన కోసం విరాళాలు అందించేందుకు మరింత మంది దాతలకు స్పూర్తినిస్తున్నందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

## వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్స్,సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్ఠాత్మక సంస్థల ప్రతినిధులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు.

ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళ్లు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు.

'స్త్రీవాద అభ్యాసంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమనికలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాలపై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను ప్రస్తావిస్తారు.ఢాక్టర్ జోజ్ ధేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించి, కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు.గొప్ప చర్చలు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థవంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశాలలో హైదరాబాద్, ఢిల్లీ,మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవిద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక, ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రధానం చేస్తారు.

# ఆది దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్ జి రామన్ గౌడ్ లు హిమాయత్ నగర్ డివిజన్లోని అన్ని శివాలయాలను దర్శించుకున్నారు. శివనామ స్మరణ చేస్తూ భక్తులతో కలిసి శివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విటల్వాడీలోని శివాలయంలో భక్తులకు ఫలహారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కోటి సూర్యుల శక్తి సమానుడు ముక్కంటి అన్నారు. ఆది దేవుడు శివుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్ ,సందీప్ ,హితేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన రైతు సబ్బు నాగయ్య తన వ్యవసాయ పొలంలో ఉన్న గడ్డి వాముకు బుధవారం గుర్తి తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలి బుడిద అయ్యింది. గమనించిన చుట్టు పక్కల ఉన్న రైతులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. పక్కనే ఉన్న చెట్టుకు కట్టెసి ఉన్న పశువులను రక్షించారు. గడ్డివాము విలువ రూ.70 వేలు ఉంటుందని అప్పు చేసి పశువుల కోసం వరి గడ్డిని కొనుగోలు చేసి తెచ్చుకున్నాని రైతు సబ్బు నాగయ్య తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

## అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయంలి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కుక్కింద నరసింహులు కూతురు రాఘవి(19)అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచింది రాఘవి అకాల మరణానికి చింతిస్తూ,పోమాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొందుటి నరేష్ ఆధ్వర్యంలో రూ.5000లను కుక్కింద రాఘవి అంతిమ సంస్కారానికై ఆర్థిక సహాయంగా అందించి,రాఘవి కుటుంబ సభ్యులకు,పోమాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కుక్కింద రాములు,ప్రధాన కార్యదర్శి మందుల యాదయ్య,డైరెక్టర్లు ఇట్యాల రాజశేఖర్,బుడ్డోల్ల గోపాల్,మాజీ సర్పంచ్ కృష్ణయ్య,గ్రామ పెద్దలు గుట్టమీది నరసింహులు,కుక్కింద వెంకటయ్య,కొండనోల్ల జంగయ్య, యం.గోపాల్,సి. రాములు, ఎ.శ్రీహరి,యం. మహేష్, బి.ఆంజనేయులు, కె.రాములు, యం.ఎల్లప్ప, యం.యాదగిరి, యం.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా శివరాత్రి వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండలంలో బుధవారం శివరాత్రి వేడుకలను భక్తులు, నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల పరిధిలోని మహిమాన్విత కందూరు రామలింగేశ్వర శైవ క్షేత్రంలో భక్తులు వేకువ జాము నుండే క్యూలైన్లో ఉండి దర్శనానికి పోటెత్తారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు, నిర్వాహకులు భక్తుల సౌకర్యం కోసం చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. కోనేరుకు కంచెను ఏర్పాటు చేశారు. మంచి నీటి వసతిని కల్పించారు. కోనేరు చుట్టూ వెలసిన కల్పవృక్షాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అడ్డాకుల మండల కేంద్రంలో బస్టాండు నుంచి శివాలయం వరకు బింద సేవ, కళ్యాణ విగ్రహాల ఊరేగింపు, నందికొలసేవ నిర్వహించారు. సాయంత్రం శివాలయంలో రుద్రాభిషేకం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బీజేపీ నాయకుడు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో మాలే వెంకటన్న అనారోగ్యంతో బుధవారం చనిపోవడంతో జిల్లా మాజీ బీజేపీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. బాల రాములు, మాల రవి, మాల లక్ష్మయ్య, మాల శేఖర్, మాల ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం

**- వేలాదిగా తరలివచ్చిన చెంచులు**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు**



లింగాల, ఫిబ్రవరి : మహా శివరాత్రి పురస్కరించుకొని బుధవారం లింగాల మండలంలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నల్లమల అటవీ ప్రాంతంలోని బౌరాపురం చెంచుపెంటలో పురాతన భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆవరణలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని చెంచు సంస్కృతి సంప్రాదాయాల ప్రకారం ఘనంగా నిర్వహించారు. జాతరకు మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్,నల్గొండ, రంగారెడ్డి జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వందలాది మంది చెంచులు భారీగా తరలివచ్చారు. కళ్యాణోత్సవంలో భాగంగా చెంచులు ఎదుర్కోళ్ల సేవలను నిర్వహించారు.బౌరాపురం చెరువు ఒడ్డున వెలసిన భైరవస్వామికి, మైసమ్మ అమ్మవారికి పూజలు చేశారు. చెంచు మహిళలు బోనమెత్తి అమ్మవారికి మొుక్కుబడులను చెల్లించుకున్నారు. చెంచులు డప్పులతో ఆటలాడుతూ చేసిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం తరపున ప్రభుత్వ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ,డాక్టర్ అనురాధ దంపతులు పట్టు వస్త్రాలు మంగళ సూత్రాలు సమర్పించారు. ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కళ్యాణమండపంలో చెంచు పూజారులు సాంప్రదాయ రీతిలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చెంచులతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు భక్తులు, భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భోజనం, నీడ, నీరు, సౌకర్యాలను ప్రభుత్వమే కల్పించింది. జిల్లా వైద్య శాఖ, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ,ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇరుకైన అడవి మార్గం గుండా వాహనాలు బౌరాపురానికి రావడంతో అడవి మార్గం శివనామస్మరణతో మారుమ్రోగింది. ట్రాఫిక్ అంతరాయంతో భక్తులు కాలినడకన దేవాలయానికి చేరుకున్నారు. లింగాల ఎస్సై నాగరాజు పర్యవేక్షణలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, భక్తులకు ఇబ్బందులకు తలెత్తకుండా తగురీతుల భద్రత చర్యలు తీసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి చెంచు బంధుమిత్రులు చెంచుల జాతరకు తరలి రావడంతో చెంచుపేంటల్లో పండుగ వాతావరణం నెలకొంది.





## తెలంగాణ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపిక.



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** బుధవారం మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర బాస్కెట్ బాల్ యూత్ అండర్ 16 బాలబాలికల జట్లకు ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్ అడ్వకేట్, మహబూబ్ నగర్ జిల్లా భాస్కర్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అహ్మద్ జాకీర్, నసూరుల్లా హైదర్, మనోహర్ రెడ్డి, హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్ పి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం వల్ల జిల్లాలో ఉన్న నూతన క్రీడాకారులకు మంచి ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రీయ సాయి గట్టుకు ఎంపికైన క్రీడాకారులు క్రమశిక్షణతో విజేతలు గాని ఇవ్వాలని సూచించారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంగం కార్యదర్శి మాట్లాడుతూ ఈ ఎంపికలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది బాలబాలికలు హాజరైనట్లు పేర్కొన్నారు. తెలంగాణ జట్టుకు 25 మంది బాలురు 20 మంది బాలికలను ప్రాబబుల్స్ కి ఎంపికలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించి క్రీడలు ఎంపిక చేసి ఏప్రిల్ 9వ తేదీ నుండి 16 వ తేదీ వరకు జరిగే 40వ జాతీయస్థాయి యూత్ అండర్ 16 బాలబాలికల ఛాంపియన్షిప్ కోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం చైర్మన్ మీరు అర్షద్ అలీ,మహబూబ్ నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం సభ్యులు కే శుభాన్ జి, మీర్ ఖలేదు అలీ, మహమ్మద్ ఇలియాస్, గోపాలకృష్ణ, ఫరూక్ మమకరం,తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరానికి పోటెత్తిన భక్తులు.

**ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు.**





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించు కోవడానికి భక్తులు పోటెత్తారు. పాప నాశనంలో భక్తులు స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. మహా శివరాత్రి పర్వదినాన డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు కల్పించిన సౌకర్యాల గురించి ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులను ఆలయ చైర్మన్, ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, శాలువా కప్పి సన్మానించి ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలకు భోగమహేశ్వరంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. కొండపైకి ఆర్టీసీ వారు ఏర్పాటు చేసిన బస్సుల్లో భక్తులు తరలివెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757